## “బిఎస్ఎన్ఎల్ టవర్ కార్పొరేషన్  లిమిటెడ్” ను రద్దు చేయాలి--బిఎస్ఎన్ఎల్ ను కాపాడాలి

బి ఎస్ ఎన్ ఎల్ టవర్  కార్పొరేషన్ లిమిటెడ్ ను రద్దు చేయాలని కోరుతూ ఆల్ యూనియన్స్ & అసోసియేషన్స్ పిలుపు మేరకు నేడు 12.4.2018న సమైక్యముగా ధర్నా  నిర్వహిస్తున్నాము. బిఎస్ఎన్ఎల్ కు  66847 మొబైల్ టవర్లు వున్నాయి. ఇందులో 61124 టవర్స్ ను  బిఎస్ఎన్ఎల్ తన  సొంత నిధులతో స్థాపించింది. మిగతా 5723 టవర్సును “యూనివర్సల్ సర్వీస్ ఆబ్లిగేషన్ ఫండ్” నుండి లభించిన నిధులతో స్థాపించింది. దేశం లో వున్న మొత్తం 4,42,000 టవర్సు లో బిఎస్ఎన్ఎల్ కు 15 శాతం వున్నాయి. ఈ టవర్సును బిఎస్ ఎన్ఎల్ నుండి విడగొట్టి  బిఎస్ఎన్ఎల్ కు అనుబంధముగా వుండే సబ్సిడియరి టవర్ కంపెనీని ఏర్పాటు చేయాలని 12.09.2017 న ప్రధాన మంత్రి శ్రీ మోడి అధ్యక్షతన జరిగిన కేంద్ర మంత్రివర్గ  సమావేశం ఆమోదించింది. టవర్ కంపెనీ ఏర్పాటుకు వ్యతిరేకముగా గతము  లో సమ్మెతో సహ అనేక పోరాటాలను సమైక్యముగా చేశాము. వేతన సవరణ చేయాలని, టవర్ కంపెనీ ఏర్పాటును విరమించాలని 2017 డిసెంబరు 12,13 తేదీల్లో రెండు రోజుల సమ్మె చేశాము.

అయినప్పటికి పట్టించుకోకుండా ప్రభుత్వము "బిఎస్ఎన్ఎల్ టవర్ కార్పొరేషన్ లిమిటెడ్"(బిటిసిఎల్)  పేరుతో సబ్సిడియరి టవర్ కంపెనీని 04.01.2018న రిజిస్ట్రార్ ఆఫ్ కంపెనీస్, న్యూ ఢిల్లీ  వద్ద రిజిస్టర్ చేసింది. ప్రారంభ డైరెక్టర్లుగా బిఎస్ఎన్ఎల్ సిఎండి శ్రీ అనుపమ్ శ్రీవాస్తవ్, మరియు బిఎస్ఎన్ఎల్ డైరెక్టర్లు శ్రీమతి సుజాతా రాయ్, శ్రీ ఎన్.కె.మెహతా, మరియు శ్రీ ఆర్.కె.మిట్టల్ వున్నారు. బిటిసిఎల్ ను రు.10,000 కోట్లు ఆథరైజ్డ్ పెట్టుబడి, మరియు  రు. 17,000 కోట్లు పెయిడ్ అప్ పెట్టుబడి తో ఏర్పాటు చేసింది. బిటిసిఎల్ లో 100% వాటాలు బిఎస్ ఎన్ఎల్ వే కాబట్టి దానిపై  100% యాజమాన్యం బిఎస్ఎన్ఎల్ దే. కాబట్టి బిటిసిఎల్ చేసే ప్రధాన నిర్ణాయాలన్నీ బిఎస్ఎన్ఎల్ ఆమోదం తో జరగాలి. ఇంతేగాక బిటిసిఎల్ సిఎండి గా బిఎస్ఎన్ఎల్  సిఎండి వుండవచ్చు,  లేదా మరొకరిని ని బిఎస్ఎన్ఎల్ నియమించ వచ్చు. ఈ అధికారం దానికి 100% యజమానిగా వున్న బిఎస్ఎన్ఎల్ కే వున్నది. కానీ మోడి ప్రభుత్వము ఇందుకు విరుద్ధముగా డిఓటి లో జాయింట్ సెక్రెటరిగా వున్న ఐఏఎస్ అధికారి శ్రీ అమిత్ యాదవ్ ను బిఎస్ఎన్ఎల్ తో ప్రమేయం లేకుండానే నియమించింది. బిఎస్ఎన్ఎల్ సిఎండి యే బిటిసిఎల్ కి కూడా ఛైర్మన్ గా వుండాల్సినప్పటికి అలా జరగనీయకుండా ప్రభుత్వమే తన మనిషిని బిటిసిఎల్ ఛైర్మన్  గా నియమించి బిఎస్ఎన్ఎల్ ను, బిఎస్ఎన్ఎల్ సిఎండి ని నామ మాత్రం చేసింది.  కాబట్టి బిటిసిఎల్ పై పెత్తనం బిఎసెనెల్ ది కాకుండా ప్రభుత్వానిదే అవుతున్నది.

ప్రభుత్వము ఎప్పుడు కావాలంటే అప్పుడు బిటిసిఎల్ ను ఒక ప్రయివేటు భాగస్వామితో కలిసి జాయింట్ వెంచర్ గా మార్చటం  లేదా ప్రయివేటు పరం చేయటం తేలిక అయ్యేందుకే ప్రభుత్వము ఈ విధముగా బిఎస్ఎన్ఎల్ కు బిటిసిఎల్ పై నిజమైన ఆధిపత్యం లేకుండా చేస్తున్నది. ఈ సబ్సిడియరి టవర్ కంపెనీ, తన ఆస్తులను మానిటైజ్

చేసేందుకు( అమ్ముకునేందుకు)   మరొక భాగస్వామిని కలుపుకుని ఒక జాయింట్ వెంచర్ ను ఏర్పాటు చేయవచ్చునని కమ్యూనికేషన్సు మంత్రి శ్రీ  మనోజ్ సిన్హా, 9.02.2018న రాజ్యసభలో ఒక ప్రశ్నకి ఇచ్చిన జవాబులో తెలియజేశారు. కాబట్టి బి టి సి ఎల్ ఏర్పాటు ఉద్దేశం బిఎస్ఎన్ఎల్ ను ముక్కలు చేసి ప్రయివేటు పరం చేయటమే.

టవర్ కంపెనీ ల రంగం లో కూడా అమ్మకాలు, కొనుగోళ్లద్వారా భారీ కంపెనీలు ఏర్పడుతున్నాయి. అమెరికన్ తవ్ర్ కంపెనీ వోడాఫోన్ నుండి 10,200 టవర్లను రు. 3850 కోట్లతో కొన్నది. రు.4000 కోట్లతో ఐడియా నుండి 9800 టవర్లను కొనబోతున్నది. 2016 లోనే టాటా తెలిసర్వీస్ కు చెందిన వయోమ్ టవర్ కంపెనీ లో 51 శాతం వాతాని కొన్నది. ఈ కొనుగోళ్ల వలన అమెరికన్ టవర్ కంపెనీ కి 80000, ఇండస్ టవర్స్ కంపెనీకి కి 123000, భార్తి ఇన్ఫ్రాటెల్ (ఎయిర్టెల్ ది)కి 91000 టవర్సు వుంటాయి. ఈ భారీ స్థాయి పోటీలో తట్టుకోవాలంటే బిటిసిఎల్ కు భారీ పెట్టుబడి కావాలి. కాబట్టి ఈ పెట్టుబడి కోసం బి టి సి ఎల్ లో ప్రయివేటు భాగస్వామిని అనుమతించే కార్యక్రమం ముందుకొస్తుంది.

తన టవర్లు బి టి సి ఎల్ కు బదిలీ అయిన తరువాత తాను వాడుతున్న ప్రతి టవర్ కూ బిఎస్ఎన్ఎల్ అద్దె చెల్లించాల్సి వస్తుంది. దీని వలన బిఎస్ఎన్ఎల్ పై పెద్ద భారం పడుతుంది. నష్టాలు పెరుగుతాయి. కాబట్టి బి ఎస్ ఎన్ ఎల్ మనుగడకు టవర్ కంపెనీ ఏర్పాటును రద్దు చేయతం అవసరమని అన్ని యూనియన్లు, అసోసియేషన్లు భావిస్తున్నాయి. టవర్ కంపెనీ ని రిజిస్టర్ చేయటం అయినప్పటికి, అది ఇంకా పని ప్రారంభించ లేదు. కాబట్టి బి ఎస్ ఎన్ ఎల్ బోర్డు టవర్ కంపెనీ పనిని ప్రారంభం కాకుండా చూడాలని, లేకుంటే నిరవధిక సమ్మె చేస్తామని అన్నీ యూనియన్లు, అసోసియేషన్లు సమైక్యముగా హెచ్చరించాయి. ఈ పోరాటం లో భాగముగా 12.4.2018న ధర్నాలు చేయాలని, 19.4.2018న అన్నీ రాష్ట్రాలలో ఛలో రాజ్ భవన్ కార్యక్రమాన్ని నిర్వహించి గవర్నర్ కు మెమోరాండం సమర్పించాలని సమైక్యముగా పిలుపునిచ్చాయి. మన సర్కిల్ లో రాజ్ భవన్  లేనందున  19.4.2018న విజయవాడ లో బి ఎస్ ఎన్ ఎల్ భవన్ నుండి ఉదయం 10.30 గం.కు ప్రదర్శనను ప్రారంభించి సబ్ కలెక్టర్ ఆఫీసు కు వెళ్ళి సబ్ కలెక్టర్ ద్వారా గవర్నర్ర్ కు మెమోరాండం పంపించాలని సర్కిల్ జె ఏ సి నిర్ణయించింది. కృష్ణా మరియు చుట్టుపక్కల జిల్లాల నుండి ఈ ప్రదర్శనలో పెద్ద ఎత్తున పాల్గొనాలని, అన్నీ జిల్లాలనుండి ప్రాతినిద్యం వుండాలని పిలుపునిచ్చింది.

టవర్ కంపెనీ ఏర్పాటును రద్దు చేయాలని కోరుతూ 12.4.2018న ధర్నాలను, 19.4.2018 న విజయవాడలో జరుగు ప్రదర్శనను సమైక్యముగా అన్నీ యూనియన్లను, అసోసియేషన్లను కలుపుకుని జయప్రదం చేయాల్సిందిగా విజ్ఞప్తి చేస్తున్నాము.

**బి ఎస్ ఎన్ ఎల్ ఎంప్లాయీస్ యూనియన్, ఆంధ్రప్రదేశ్ సర్కిల్**